నమస్తే!

IIT Bombay వారి cdeep తరపున ఈ Tutorial కి స్వాగతం. ఈ tutorial తో మీరు camstudio software లో నైపుణ్యం సాధించవచ్చు. ఈ tutorial మీకు అతిసులువుగా cam studio నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది.

మనం ఏ విషయాన్నైనా చిత్రాల సహాయం తో సులువుగా అర్థమయ్యే రీతిలో చెప్పడం ద్వారా చాలా త్వరగా నేర్చుకోవచ్చు. ఆడియో మరియు వీడియో ప్రదర్శనల ద్వారా మనం విషయాలను అతిస్పష్టంగా తెలుసుకోవచ్చు. camstudio ఒక స్క్రీన్ రికార్డింగ్ చేసే సాఫ్ట్ వేర్. అంటే మనం కంప్యూటర్ స్క్రీన్ మీద చేసే అన్ని పనులను రికార్డు చేసుకొని తర్వాత మళ్ళీ play చేసుకొని చూసుకునేందుకు ఉపయోగపడుతుంది.

camstudio ద్వారా

1. ఒక కొత్త సాఫ్ట్ వేర్ ని ఎలా వాడాలి, దాని ఉపయోగాలు ఏంటో చూపించవచ్చు.
2. schools కి, college ల కోసం audio-video ట్యుటోరియల్ తయారు చేయవచ్చు.
3. ఒక వ్యక్తికి training ఇవ్వడానికి వాడే video లని చేయవచ్చు.
4. ఒక పనిని ఎలా చేయాలో చూపించవచ్చు.
5. avi ఫైల్ ని flash ఫైల్ గా కూడా మార్చవచ్చు.

ఈ చిన్న సాఫ్ట్ వేర్ యొక్క ఉపయోగాలు చాలా ఉన్నాయి.

camstudio మైక్రోసాఫ్ట్ వారి విండోస్ 95, 98, Me, NT 4.0, 2000 మరియు XP లో వాడవచ్చు. ఈ సాఫ్ట్ వేర్ ని వాడటానికి మీ కంప్యూటర్ లో 400MHz processor, 64MB RAM, hard disk లో install చేయడానికి 4MB space ఉంటే చాలు. camstudio ఒక open source సాఫ్ట్ వేర్, అంటే మీరు ఇంటర్నెట్ నుండి ఉచితంగా డౌన్ లోడ్ చేసుకొని వాడుకోవచ్చు.

www.camstudio.org అనే సైట్ ఓపెన్ చేయండి. క్రిందకి స్క్రోల్ చేసి "Download" అన్న link మీద క్లిక్ చేయండి. అక్కడ ఇచ్చిన సూచనలు పాటించి, install చేయండి.

install చేసిన తర్వాత, camstudio icon మీద డబల్ క్లిక్ చేస్తే చాలు. camstudio dialogue box ఓపెన్ అవుతుంది. ఆ box మీద main menu కనిపిస్తుంది.

"Files" లో Record, Stop, Pause, Exit అని నాలుగు ఆప్షన్ లు కనిపిస్తాయి. ఇవేకాక, వీటికి సంబందించిన బటన్ లు కూడా కనిపిస్తాయి. Record చేయడానికి ఎరుపు రంగు బటన్, Pause చేయడానికి నలుపు రంగు బటన్, రికార్డింగ్ ఆపటానికి నీలి రంగు బటన్ లను వాడవచ్చు.

అయితే రికార్డు చేసే ముందు, మనం ఎంత ఏరియా లో రికార్డు చేయాలనుకుంటున్నామో నిర్ణయించుకోవాలి. దానికి, "Region" లోకి వెళ్తే మూడు ఆప్షన్ లు వస్తాయి. అందులో Region ని ఎంచుకొని, Record పైన క్లిక్ చేస్తే, అప్పుడు ఒక rectangle shape లో మనకి కావలసిన ఏరియా ని సెలెక్ట్ చేసుకోవచ్చు. ఆ ఏరియా లోనే రికార్డింగ్ జరుగుతుంది. తర్వాత "Fixed Region" ని ఉపయోగించి, మనం సెలెక్ట్ చేసుకున్న ఏరియా ని pixel లో చెప్పవచ్చు. "Full Screen" ని ఉపయోగించి, కంప్యూటర్ స్క్రీన్ మొత్తం రికార్డింగ్ చేసుకునేందుకు వాడుకోవచ్చు.

camstudio లో "Enable Autopan" అనే ప్రత్యేక సౌకర్యం ఉంది. ఈ ఆప్షన్ ని ఎంచుకుంటే, cursor పని చేసే ప్రతి ఏరియా రికార్డు అవుతుంది. దీనివల్ల మనం ఎక్కువగా పని చేసే region ని రికార్డు చేసుకోవచ్చు. మనం ఇక్కడ pan speed కూడా మార్చుకోవచ్చు.

Option కింద "Video Options" అని ఒక సౌకర్యం ఉంది. ఇందులో మనం చేసున్న వీడియో ఫైల్ సైజు చిన్నగా ఉండటానికి సరిపడే compressor ని ఎంచుకోవచ్చు. ఇందులో సామాన్యంగా "Microsoft Video1" అనే compressor ఉంటుంది. మనకి కావలసిన comressor ని ఈ deop box నుండి ఎంచుకోవచ్చు. అంతేకాక మన అవసరానికి తగిన codecs ని ఇంటర్నెట్ నుండి డౌన్ లోడ్ కూడా చేసుకోవచ్చు.

Video Options ఉపయోగం ఏంటంటే, మనకి కావలసిన వీడియో ఫైల్ కి తగిన filesize, quality మరియు frame rate లని సెట్ చేసుకోవచ్చు. దీని ద్వారా చాలా రికార్డింగ్ లు చేయాల్సిన అవసరం ఉండదు.

Key frames, Capture frames మరియు Palyback rate యొక్క value సెట్ చేయడానికి మొదటగా "Audio Adjust" ని తీసివేయండి. ఇప్పుడు మన అవసరానికి తగిన value ని సెట్ చేసుకోవచ్చు. ఈ ట్యుటోరియల్ రికార్డు చేయడానికి, నేను Microsoft Video1 compressor ని వాడుతున్నాను. Key frames ని 5 కి, Capture frame ని 200 కి, Playback Rate ని 5 కి సెట్ చేస్తున్నాను. అంతేకాక, quality ని 50 కి తగ్గిస్తున్నాను.

నేను ఈ value ని మారుస్తూ,నా స్వంతంగా నా ఫైల్ యొక్క సైజు quality కి సరిపడేటట్టుగా ఈ value లని కనుక్కున్నాను.

మన వీడియో చూసే వారు మనం స్క్రీన్ లో ఏ ఏరియా లో పని చేస్తున్నామో, అది గమనించే విధంగా మనం "cursor options" ని మలచుకోవచ్చు.

Options కింద, Cursor Option ని క్లిక్ చేస్తే ఒక డైలాగ్ బాక్స్ వస్తుంది. అందులో "Hide Cursor" అని, మన cursor కనిపించకుండా చేసే ఆప్షన్ ఉంది.

సామాన్యంగా ఇది Show Cursor అని ఉంటుంది. ఇందులో మూడు రకాల cursor లు ఉన్నాయి. Actual Cursor, Custom Cursor (dropbox నుండి ఎంచుకోవచ్చు), లేదా మీ కంప్యూటర్ లో ఉన్న cursor folder నుండి మీకు కావలసిన cursor ని లోడ్ చేసుకోవచ్చు. cursor కింద ఏరియా, ఇది క్లిక్ చేసి చేసుకోవచ్చు. దాని shape, size, color కూడా మార్చుకోవచ్చు. Ok అని క్లిక్ చేయండి.

ఇది వాడితే మీ cursor మారదు కాని రికార్డు ఐన వీడియోలో custom highlight ఉన్న cursor కనిపిస్తుంది.

నేను మీకు చేసి చూపిస్తాను.

సామాన్యంగా, camstudio ఆడియో ని రికార్డు చేయదు. మీరు మైక్రోఫ్రోన్ ఉపయోగించి ఆడియో రికార్డు చేయవచ్చు. ఆడియో-వీడియో ట్యుటోరియల్ చేయడానికి ఆ ఆప్షన్ ని క్లిక్ చేసి వాడవచ్చు. ఈ ఆప్షన్ వాడటానికి మైక్రోఫ్రోనే ఉంటే చాలు. మీ కంప్యూటర్ కి స్పీకర్ తో కూడా ఇక్కడ ఉన్న ఆప్షన్ వాడి రికార్డు చేయవచ్చు.

ఇవేకాక Program Options, వాటికి suboption లు కూడా ఉన్నాయి. ఈ ఆప్షన్ తో మనం రేకార్డ్ చేసేటప్పుడు camstudio ఎలా ఉండాలో నిర్ణయించవచ్చు. మాములుగా "minimize program on start recording" అని ఉండేట్టు చూడండి. ఇది camstudio ని, కింద right hand corner లో దాచేస్తుంది. ప్రస్తుతం ఇక్కడ మీకు రెండు camstudio icon లు

కనిపిస్తాయి. ఎందుకంటే నా camstudio ఉపయోగించి ఈ ట్యుటురియల్ రికార్డు చేస్తున్నాను.
"Record to Flash Options" లో మరికొన్ని sub option లు ఉన్నాయి. ఈ "keyboard shortcut ఆప్షన్" ని Record, Pause, Stop వంటి వాటికి hot keys సెట్ చేయడానికి వాడవచ్చు. వీటిలో ఏవైనా మీరు సెలెక్ట్ చేసుకోవచ్చు.
నేను చెప్పింది మీకు బాగా అర్ధమయ్యింది అనుకుంటాను. ఆడియో-వీడియో ట్యుటోరియల్ చేయడానికి, మీ సొంత రికార్డింగ్ లకి ఈ సాఫ్ట్ వేర్ ని ఉపయోగించుకోండి. మీరు camstudio basics నేర్చుకున్న తర్వాత, advanced కోర్సు కూడా నేర్చుకోవలనుకుంటున్నారు కదూ. అప్పటి వరకు సెలవు తీసుకుంటున్నాను.

మీ కాంత్రి
cdeep, iitbombay
ధన్యవాదములు.